# బీఆర్ఎస్‌తోనే అభివృద్ధి

- బీజేపీ, కాంగ్రెస్ నాయకులు మాయమాటలు నమ్మొద్దు
- లోకేశ్వరం రోడ్ షోలో ఎమ్మెల్యే అభ్యర్థి విఠల్ రెడ్డి
- ఊరూరా ముమ్మరంగా ప్రచారం


లోకేశ్వరం : ఎమ్మెల్యే విఠల్‌రెడ్డిని గజమాలతో సన్మానిస్తున్న తరోడా వాసులు

లోకేశ్వరం, నవంబర్ 24 : పదేళ్లలో బీఆర్ఎస్ చేసిన అభివృద్ధిని దృష్టిలో ఉంచుకొని సరైన అభ్యర్థికే ఓటు వేయాలని ముథోల్ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి విఠల్‌రెడ్డి ఓటర్లను అభ్యర్థించారు. లోకేశ్వరంతో పాటు బామ్ని, గడ్‌చాంద, పిప్రి, నగర్, ధర్మోరా, కిష్టాపూర్, మొహల గ్రామాల్లో రోడ్ షో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. బీజేపీ, కాంగ్రెస్ నాయకుల మాయమాటలు ఎవరూ నమ్మవద్దని సూచించారు. పుట్టిన బిడ్డ నుంచి వృద్ధుల వరకు ప్రభుత్వం సంక్షేమ పథకాలను అందిస్తున్నదని, దేశ చరిత్రలో ఎక్కడా లేని విధంగా ఆడపిల్ల పెళ్లి ఖర్చులకు కల్యాణ లక్ష్మి, షాదీముబారక్ కింద సాయం అందిస్తున్న దని పేర్కొన్నారు. పంట పెట్టుబడికి రైతులను ఆదుకు న్నది కేసీఆర్ అని, ఈ పథకాన్ని బీజేపీ కేంద్రంలో కాపీ కొట్టిందని తెలిపారు. రైతు చనిపోతే 15 రోజుల్లో వారి ఖాతాల్లో రూ. 5 లక్షలు జమ చేస్తు న్నదని బీఆర్ఎస్ ప్రభుత్వమేనని రైతును రాజు చేసింది బీఆర్ఎస్ ప్రభుత్వమేనని పేర్కొన్నారు. కుల, మత తేడా లేకుండా అన్ని వర్గాలకు న్యాయం చేసే ఒకే ఒక ప్రభుత్వం బీఆర్ ఎస్ ప్రభుత్వం అని తెలిపారు. రమాదేవి మాట్లా డుతూ బీజేపీ ఓటర్లను కొనుగోలు చేసే ప్రయ త్నం చేస్తుందని విమర్శించారు. కారు గుర్తుకు ఓటు వేసి ఎమ్మెల్యే విఠల్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జడ్పీ మాజీ చైర్మన్ లోలం శ్యాంసుందర్, కిరణ్ కొమ్రె వార్, ఎంపీపీ లలితా భోజన్న, వైస్ ఎంపీపీ నారా యణ రెడ్డి, బీఆర్ఎస్ మండల కన్వీనర్ కరిపె శ్యాంసుందర్, సింగిల్ విండో చైర్మన్ రత్నాకర్ రావు, సర్పంచ్‌ల సంఘం అధ్యక్షుడు భుజంగ్ రావు, సర్పంచ్‌లు వెంకట్ రావు, సునీత, సాయన్న సౌజన్య కపిల్, శైలజా నరేందర్ రెడ్డి, రమణా రెడ్డి, ఎంపీటీసీ రాణి అనిల్, ఎంపీటీసీ దత్తురాం పటేల్, తోట ఇందిరా గంగాధర్, నాయకులు నాలం గంగాధర్, సుదర్శన్ రెడ్డి, దిగంబర్, దడిగే రవి, బండి ప్రశాంత్, సిరిపెల్లి గంగారాం, రమేశ్ గౌడ్, భోజారెడ్డి పాల్గొన్నారు.


కుభీర్ : మైనార్టీలను ఓట్లు అభ్యర్థిస్తున్న బీఆర్ఎస్ నాయకులు


లోకేశ్వరం : బీఆర్ఎస్‌లో చేరిన కార్యకర్తలతో భైంసా ఏఎంసీ వైస్ చైర్మన్ జేకే పటేల్

### బీఆర్ఎస్‌లో చేరిక

లోకేశ్వరం, నవంబర్ 24 : కేసీఆర్ సంక్షేమ పథకాలు నచ్చి లోకేశ్వరం మండలం హద్‌గాం గ్రామానికి చెందిన ఒడ్డెర కులస్తులు 25 మంది శుక్రవారం బీఆర్ఎస్‌లో చేరారు. వారికి భైంసా ఏఎంసీ వైస్ చైర్మన్ జేకే పటేల్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. సర్పంచ్ భీంరావు, హవర్గ ఎంపీటీసీ సాయారెడ్డి, దిలీప్, రమేశ్, కార్యకర్తలు పాల్గొన్నారు.

### భైంసాలో..

భైంసా, నవంబర్ 24 : భైంసాలోని సిద్దార్థ నగర్‌లో బీఆర్ఎస్ నాయకులు ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వ పథకాలను వివరించారు. అనంతరం మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ కృష్ణ మాట్లాడుతూ సీఎం కేసీఆర్ పాలనలోనే సబ్బండ వర్గాల ప్రజలకు సంక్షేమ ఫలాలు అందుతున్నాయ న్నారు. ఎవరెన్ని మాయమాటలు చెప్పినా ప్రజ లు నమ్మే స్థితిలో లేరన్నారు. కారు గుర్తుకు ఓటు వేసి ఎమ్మెల్యే విఠల్ రెడ్డిని అత్యధిక మెజార్టీ అందించాలన్నారు. ఇందులో ప్రసన్నజిత్ అగ్రే, రమేశ్ మాశెట్టి వార్, సాయినాథ్, సూరి, తోట రాము, యశ్వంత్ బన్సోడే, లక్ష్మణ్, తదితరులు ఉన్నారు.

### కుభీర్‌లో..

కుభీర్, నవంబర్ 24 : గతంలో కాంగ్రెస్ సర్కారు ఉన్నప్పుడు పాలన ఎట్లుండె..ఇప్పుడు కేసీఆర్ పాలన ఎట్లున్నదని మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు ఎన్నీల అనిల్, స్థానిక సర్పంచ్ పానాజీ మీరా విజయ్‌కుమార్ పేర్కొన్నారు. కుభీర్‌లో పలు గల్లీలో ఇంటింటా ప్రచారం నిర్వహించారు. గడపగడపకూ వెళ్లి కారు గుర్తుకు ఓటేయ్యాలని కోరారు. కాంగ్రెస్, బీజేపీలకు కాలం చెల్లిందని, వారి మాయ మాటలకు మోసపోయి ఓటేస్తే మనల్ని కష్టాల ఊబిలోకి దించేస్తారని పేర్కొన్నారు. బీఆర్ఎస్ నాయకులు బొప్ప నాగలింగం, గడ్డం సంజీవ్, సాయినాథ్, కందుర్ బడా సాయినాథ్, షాహిద్ పాల్గొన్నారు.

### అభివృద్ధిని చూసి ఓటేయ్యండి..

ముథోల్, నవంబర్ 24 : తెలంగాణ ప్రభుత్వ హయంలో జరిగిన అభివృద్ధిని చూసి ప్రజలు ఓటు వేయాలని ముథోల్ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి విఠల్ రెడ్డి పేర్కొన్నారు. మండలంలోని తరోడా గ్రామంలో ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం వచ్చిన తర్వాత ప్రతీ గ్రామంలో సీసీ రోడ్లు, డ్రైనేజీల నిర్మాణంతో పాటు అనేక ప్రగతి జరిగిందని పేర్కొన్నారు. అలాగే ప్రభుత్వం ఇంటింటికీ సంక్షేమ పథకాలను అందించిన ఘనత కేసీఆర్ ప్రభుత్వానిదేనని తెలిపారు. తనను మరోసారి భారీ మెజార్టీతో గెలిపించాలన్నారు. అనంతరం ఎమ్మెల్యేను స్థానిక మాజీ సర్పంచ్ ఆరీఫ్, నాయకులు గజమాలతో సన్మా నించారు. మాజీ పీఏసీఎస్ చైర్మన్ సురేందర్ రెడ్డి, ఎంపీటీసీ గంగాధర్, గ్రామ ప్రజలు, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు తదితరులు పాల్గొన్నారు.


కుంటాల : రోడ్ షోలో మాట్లాడుతున్న బీఆర్ఎస్ నేత పడకంటి రమాదేవి


భైంసా : ఓటును అభ్యర్థిస్తున్న బీఆర్ఎస్ నాయకులు

### బీఆర్ఎస్‌ది ప్రజా సంక్షేమ పాలన

భైంసాటౌన్, నవంబర్ 24 : బీఆర్ఎస్‌ది ప్రజా సంక్షేమ పాలన అని ఎమ్మెల్యే తమ్ముడు మాజీ జడ్పీటీసీ సూర్యం రెడ్డి పేర్కొన్నారు. బీఆర్ఎస్ అభ్యర్థి ఎమ్మెల్యే విఠల్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని కోరుతూ శుక్రవారం కామోల్ గ్రామంలో ఇంటింటా ప్రచారం చేశారు. ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ పథకాలను వివరించారు. కారు గుర్తుకు ఓటు వేయాలని అభ్యర్థించారు. స్థానిక సర్పంచ్ ముత్తవ్వ, పీఏసీఎస్ చైర్మన్ దేవేందర్ రెడ్డి, ఎంపీటీసీ నర్సారెడ్డి, మాణిక్ పటేల్, బీఆర్ఎస్ నాయకులు రాజేందర్, రాం కుమార్, సచిన్ పటేల్, పోతన్న ఉన్నారు.

### విఠల్ రెడ్డిని హ్యాట్రిక్ ఎమ్మెల్యేగా గెలిపించాలి

కుంటాల, నవంబర్ 24 : విఠల్ రెడ్డిని హ్యాట్రిక్ ఎమ్మెల్యేగా గెలిపించాలని బీఆర్ఎస్ నాయకులు పడకంటి రమాదేవి పేర్కొన్నారు. పెంచికల్ పాడ్, విఠాపూర్ వెంకూర్‌లో బీఆర్ఎస్ అభ్యర్థి ఎమ్మెల్యే విఠల్ రెడ్డికి మద్దతుగా ఆమె ఎన్నికల ప్రచా రం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు. ప్రతి ఇంటికీ ప్రభుత్వ సంక్షేమ పథకం అందుతున్నదని దానిని మరిచిపోవద్దని కోరారు. ఎమ్మెల్యే విఠల్ రెడ్డి సౌమ్యుడు అని అందరి సమస్యలు వింటారని పేర్కొన్నారు. నియోజకవర్గ ప్రజలకు అందరికీ అందుబాటులో ఉంటారని పేర్కొన్నారు. బీఆర్ఎస్ మండల కన్వీనర్ పడకంటి దత్తు, జడ్పీటీసీ కొత్తపల్లి గంగామణి బుచ్చన్న, ఉప సర్పంచ్ గుద్దెటి కిష్టయ్య, ఆత్మ మాజీ చైర్మన్ అశోక్ రెడ్డి, సోషల్ మీడియా జిల్లా కన్వీనర్ పెంటవార్ దశరథ్, నాయకులు దత్తు, చంద్రకాంత్, సాగర్ రావు, ఉమ్రి శ్రీధర్, సుదర్శన్ రెడ్డి, ఇంద్రారెడ్డి, జుట్టు మహేందర్, రమణ గౌడ్, వెంకటేశ్, రజనీకాంత్, ఒడ్నం అనిల్, భోగ లక్ష్మణ్, గజేందర్, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు కార్యకర్తలు పాల్గొన్నారు.


కుంటాల : పెంచికల్‌పాడ్‌లో జరిగిన రోడ్ షోకు హాజరైన ప్రజలు

## పాఠశాలను సందర్శించిన ఆర్జేడీ

భైంసా, నవంబర్, 24 : భైంసా పట్టణంలోని పిప్రి పాఠశాలను శుక్రవారం వరంగల్ ఆర్జేడీ సత్యనారాయణ సందర్శించారు. ఈ సందర్భంగా విద్యార్థుల సామర్థ్యాలు, పాఠశాలలో తొలిమెట్టు కార్యక్రమం అమలు తీరు, వర్క్ బుక్‌లను, లైబ్రెరీ బుక్స్ టీఎల్‌ఎంల అమలు తీరును పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. ఈయన వెంట పాఠశాల ప్రధానోపాధ్యాయుడు శ్రీనివాస్, ఉపాధ్యాయులు, విద్యార్థులు ఉన్నారు.


రికార్డులను పరిశీలిస్తున్న ఆర్జేడీ సత్యనారాయణ

## ముగిసిన శిక్షణ

నిర్మల్ టౌన్, నవంబర్ 24 :ఎన్నికల విధులకు హాజరయ్యే ఏపీవోలకు నిర్మల్‌లోని సెయింట్ థామస్ హైస్కూల్‌లో రెండు రోజుల పాటు నిర్వహించిన శిక్షణ కార్యక్రమం శుక్రవారం ముగిసింది. ఏపీవోలు విధి నిర్వహణలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, ఓటింగ్ విధానం, తదితర అంశాలపై మాస్టర్ ట్రైనర్లు అశోక్ ఆధ్వర్యంలో వివరించారు. ఎన్నికల విధులను ప్రతి ఒక్కరూ పారదర్శకంగా నిర్వహించాలని ఎన్నికల నియామవళిని కచ్చితంగా పాటించాలని సూచించారు.


శిక్షణనిస్తున్న అశోక్